# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 3 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 182, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




2

## మహాత్ముడికి ప్రధాని నివాళి

రాజ్‌ఘాట్ వద్ద రాష్ట్రపతి, రాహుల్ తదితరుల పుష్పాంజలి



2

## ప్రశాంత్ కిశోర్... జన్ సురాజ్ పార్టీ

అధికారికంగా ప్రారంభించిన వ్యూహకర్త




## ప్రతి కుటుంబానికి హెల్త్ కార్డు

### ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డు

### 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే

### ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త్ కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్టను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రావిరీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## హీరోయిన్ల జీవితాలతో...

# ఆడుకున్న కేటీఆర్

### సమంత విడాకులకు కేటీఆర్ కారణం

- కేటీఆర్‌కు తల్లి అక్క, చెల్లి లేరా...?
- సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు
- ఫోన్లు టాప్ చేసి బ్లాక్ మెయిల్ చేశారు
- రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బెదిరించారు
- సినీ పరిశ్రమలో కేటీఆర్ వ్యవహారం అందరికీ తెలుసు
- ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా, నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు

ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి, వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించ వద్దు





### మంత్రుల నోళ్లను... ఫినాయిల్‌తో కడగాలి

మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు పెడబొబ్బలు దేనికని ప్రశ్నించిన కేటీఆర్

కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్ రాజ్

మా కుటుంబాన్ని వివాదంలోకి లాగడం సరికాదన్న నాగార్జున

బాధ్యతగల పదవిలో ఉండి ఇవా మాటలు అన్న సబిత

కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు

2

హైదరాబాద్ అక్టోబర్ 2(నిఘా న్యూస్) అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటని వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె విరీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రి నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా

..మిగతా 2లో



## దీక్ష విరమించిన పవన్

### వేదాశీర్వచనం చేసిన పండితులు.. చిన్న కూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

తిరుమల, అక్టోబర్ 2 (నిఘా న్యూస్): డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్. దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో

..మిగతా 2లో

## దత్త మండపం ప్రారంభించిన రేవంత్

### అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా వర్ధిల్లాలని ఆకాంక్ష

హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో

..మిగతా 2లో



## చెత్తపన్ను రద్దు చేసిన చంద్రబాబు

### మచిలీపట్నంలో స్వచ్ఛతా హి సేవ



మచిలీపట్నం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. నేటి నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించారు. గాంధీ జయంతి సందర్భంగా మచిలీ పట్నంలో నిర్వహించిన స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకెళ్లారు. బానిసత్వం వద్దు స్వాతంత్ర్యమే ముద్దు అని నినదించారు. 2014 అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్‌కు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి. నీతి ఆయోగ్‌లో స్వచ్ఛభారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేశారు. దీనికి నేను ఛైర్మన్‌గా ఉన్నాను. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను. 2 లక్షలకు పైగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాం. ఏపీని ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చాం.రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల

..మిగతా 2లో



## కుప్పకూలిన కూటమి పాలన

### సంక్షేమ పథకాలు అన్నింటినీ అటకెక్కించారు

మనకు లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు

నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత ప్రారంభమైంది

మాజీ సీఎం.. వైకాపా అధినేత వైఎస్ జగన్

2

ఇంద్రకీలాద్రిపై నేటినుంచి

## శరన్నవరాత్రి

### భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



విజయవాడ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై గురువారం నుంచి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు సుమారు 13 లక్షల నుంచి 15 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అధికారులు భావిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని ఈవో రామారావు తెలిపారు. ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడిరచారు. లేజర్ షో, కృష్ణమ్మ హారతులు 12న తెప్పోత్సవం, పూర్ణాహుతితో నవరాత్రులు ముగుస్తాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం నుంచి అంతరాలయం దర్శనాలు ఉండవని అన్నారు. ఉత్సవాల నిర్వహణ విషయంలో గతేడాది లోపాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే క్యూలైన్లు, స్నానఘాట్‌లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను ఎక్కడికక్కడ అప్రమత్తం చేసేందుకు ప్రతిచోటా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## రాహుల్ దర్శకత్వంలో... హైడ్రా కూల్చివేతలు



డబ్బుల కోసమే మూసీ సుందరీకరణ

మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ విమర్శలు

2

## హైడ్రాపై కేటీఆర్... అర్థంలేని ఆరోపణలు



మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

నేడు కార్యాచరణ ప్రకటన

మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి

2

# హీరోయిన్ల జీవితాలతో ఆడుకున్న కేటీఆర్

మొదటి పేజీ తరువాయి...

స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా, నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు, చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ, బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే, దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ



కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడిరచారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కాగా మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండిరచలేదని నిలదీశారు. కాగా కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండిరచారు. మహిళలను గౌరవించాలని హితవుపలికారు.

# మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలి



హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత , రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు. మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు సినిమాల్లో నటించే ఆడవాళ్ళంటే చిన్న చూపా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నాయి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రారెడ్డి. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండిరచారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీద వేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విడాకులకు కేటీఆర్ కారణమని సమంత చెప్పిందా..? నాగచైతన్య చెప్పిండా నీకు అని కొండా సురేఖను వైఎస్సార్ సూటిగా ప్రశ్నించారు. మొన్న ఎడ్సిన ఏడ్పు ఈ చిల్లర మాటలు మాట్లాడేటప్పుడు గుర్తు రాలేదా అని అడిగారు. ఒక స్త్రీ ని చూస్తే అమ్మ అని అనేలా ఉండాలి కానీ నీ అమ్మ అని అనేలా ఉండకూడదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కాదు ముందు మీ నోర్లు ప్రక్షాళన చేసుకోవాలి. నేను ఆడదాన్ని ఏడవొచ్చు, తిట్టొచ్చు, ఏద్కెనా చేయొచ్చు అనుకుంటే చూస్తూ ఊరుకోరు. మీడియా నన్ను మర్చిపోయింది. వార్తల్లో ఉండాలి అని ఈ డ్రామాలు చేస్తున్నట్టుంది. మీకున్న పదవి వాడుకొని మంచి పనులు చేసి అటు మీడియాని ఇటు ప్రజలను మెప్పించుకోండి అని విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇదే సోషల్ మీడియాలో మా పైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే,ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా వాళ్లకు మనోభావాలు ఉండవా మా పైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా, ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా, వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలని కేటీఆర్ సూచించారు.

# కుప్పకూలిన కూటమి పాలన



అమరావతి అక్టోబర్ 2 (నిఘా న్యూస్) కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయ్యిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని మాజీ సిఎం, వైకాపా అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాట్కెన 4 నెలల్లోనే వారిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెనూ లేదు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి. విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి అటకెక్కాయి. ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ, రేషన్ డోర్ డెలివరీ, వాలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా పోయింది. వ్యవసాయం సహా అన్ని రంగాల్లో పరిపాలన కుప్పకూలింది. విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రం తిరోగమనంలో చెందుతోంది. సీఎం చంద్రబాబు మోసాల పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఏపీలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోం దన్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైసీపీ పార్టీ అనుబంధ సంఘాల తో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి అనుబంధ సంఘాల నేతలకు దిశానిర్దేశర చేశారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకెళ్లాలని వారిని ఆదేశించారు. వైసీపీ అనుబంధ నూతన సంఘాలు, వాటి జిల్లా అధ్యక్షులను ఇటీవల వైసీపీ అధినేత నియమించారు. ఈ మేరకు రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పార్టీ బలపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణులు, అనుబంధ విభాగాలు ఇకపైన యాక్టివ్ పనిచేయాలని జగన్ ఆదేశించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..' వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడం లేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం. ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు నచ్చిన వారికి మాత్రమే డబ్బులు ఇస్తున్నారు. వైసీపీ బాగుంటేనే మనమంతా బాగుంటాం. పార్టీలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే. వైసీపీ మనందరిదీ అన్న విషయాన్ని గుర్తించుకోండి. పార్టీ కోసం కష్టపడే వారికి, ఆ ప్రక్రియలో నష్టపోయిన వారికీ పూర్తిగా అండగా ఉంటాం. వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుంది. క్షేత్రస్థాయి నుంచి వైసీపీని మరింత బలోపేతం చేద్దాం. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం. మనకు లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు. ఏపీలో పరిపాలన ఘోరంగా ఉంది. అందుకనే ప్రజల్ని డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదకి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. వీళ్ల పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసే కార్యక్రమాలు మొదలుపెట్టాము. గ్రామాల వరకూ అనుబంధ విభాగాల నిర్మాణం జరగాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకూ కదలిక రావాలి. ప్రజల తరపున పోరాటాల్లో చురుగ్గా ఉండాలని చెప్పారు.

# హైడ్రాపై కేటీఆర్ అర్థంలేని ఆరోపణలు

## మూసీ బాధితులకు అండగా బిజెపి పోరాటం
## నేడు కార్యాచరణ ప్రకటన
## మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధ్కైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిరది. పేదలకు అండగా ఉండటం కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.



## దత్త మండపం
# ప్రారంభించిన రేవంత్

మొదటి పేజీ తరువాయి...

ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిథ్యం వహించా. ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దీక్ష విరమించిన పవన్

మొదటి పేజీ తరువాయి...

వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు.

# చెత్తపన్ను రద్దు చేసిన చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి...

మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరం లోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి నారాయణను ఆదేశించాం. స్వచ్ఛ ఆంధ్రప్రదేశే ధ్యేయంగా ముందుకెళ్లాలి. 2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలి. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలి. భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదు. ప్రజల ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛ సేవకులే. కొందరు స్వార్థ పరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేశారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుంది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య పేరు మీద వైద్యకళాశాల ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## రాహుల్ దర్శకత్వంలో...
# హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్): డబ్బు సంచుల కోసమే మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అనుమతిచ్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. రాహులే వెనకుండి పేదల ఇళ్లపైకి బుల్డోజర్ పంపిస్తున్నారని ఆరోపించారు. హైడ్రాను నడిపిస్తోంది సీఎం రేవంత్‌రెడ్డి కాదని.. రాహుల్ గాంధీయేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కేవలం డబ్బు కోసమే మూసీ ప్రాజెక్టును చేపట్టారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టింది మూసీ బ్యూటిఫికేషన్ కాదు, మూసీ లూటిఫికేషన్ అనికేటీఆర్ ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణపై డీపీఆర్ కాదు, ప్రాజెక్టు రిపోర్టు కూడా లేదని తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. మూసీ ప్రాజెక్టు కోసం డబ్బులు ఎక్కడ్నుంచి తెస్తారని కేటీఆర్ నిలదీశారు. మూసీపై రెండు, మూడు రోజుల్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను అని తెలిపారు. మూసీ విషయంలో సీఎంకు, మంత్రులకు సయోధ్య ఉన్నట్లు లేదన్నారు. మూసీ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లని ఎవరు చెప్పారని శ్రీధర్ బాబు అంటున్నారు. అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సీఎం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేని అసమర్థుడు అని కేటీఆర్ విమర్శించారు. డబ్బు సంచుల కోసమే మూసీ ప్రాజెక్టుకు రాహుల్ అనుమతి ఇచ్చారు. రేవంత్ రెడ్డి కాదు, రాహుల్ గాంధీనే హైడ్రాను నడిపిస్తున్నారు. రాహుల్ వెనుకుండి పేదల ఇండ్లపైకి బుల్డోజర్ నడిపిస్తున్నారు. కేవలం డబ్బుల కోసమే మూసీ ప్రాజెక్టును రాహుల్ చేపట్టారు. బుల్డోజర్ ప్రభుత్వంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రాహుల్ ఎక్కడున్నారు. మూసీ ప్రాజెక్టును ఏ కాంట్రాక్టర్‌కు ఇస్తారో త్వరలో బయటపెడుతా కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి కానీ బాధితుల కష్టాలు పట్టవా అని కేటీఆర్ నిలదీశారు.



# మహాత్ముడికి ప్రధాని నివాళి

న్యూఢిల్లీ అక్టోబర్ 2(నిఘా న్యూస్) జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిని ఇస్తాయని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

## ప్రశాంత్ కిశోర్...
# జన్ సురాజ్ పార్టీ

న్యూఢిల్లీ అక్టోబర్ 2 (నిఘా న్యూస్) ఎన్నికల మాజీ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కొత్త రాజకీయ పార్టీని బుధవారం అధికారికంగా ప్రారంభించారు. 'జన్ సురాజ్ పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఆయన, తమ పార్టీ రెండేళ్లుగా క్రియాశీలంగా ఉందని, ఎన్నికల సంఘం నుంచి ఆమోదం పొందిందని వెల్లడిరచారు. దీంతో బిహార్‌లో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతుందని అన్నారు. కొత్త పార్టీని అధికారికంగా ప్రకటించాం. అయితే ఈ పార్టీకి నాయకత్వం మాత్రం నా చేతుల్లో లేదు. రెండేళ్లుగా దీని కోసం శ్రమించిన వారే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా బిహార్ ప్రజలు ఆర్జేడీ లేదా జేడీయూ లేదా భాజపాకు మాత్రమే ఓటు వేస్తున్నారు. ప్రస్తుతం ఈ సంప్రదాయం అంతం కావాలి. మా పార్టీ రాజవంశానికి చెందినది కాదని అన్నారు. జన్ సురాజ్ పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించినట్లు వెల్లడిరచారు. భాజపాతో కలిసి తమ పనిచేస్తుందంటూ కొన్ని విపక్షాలు చేస్తోన్న ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. బిహార్ విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పునకు పిలుపునిచ్చిన పీకే. విద్యారంగంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలను సాధించేందుకు రాబోయే పదేళ్లలో రూ.5 లక్షల కోట్లు అవసరమవుతాయని చెప్పారు.



రామంతపురంలోని జనప్రియ అపార్ట్మెంట్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రమోద్ రావు, దేవేందర్, కైలాష్ జె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.
- హైదరాబాద్ అక్టోబర్ 2 (నిఘా న్యూస్)



హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు గాయం శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి గడ్డం మధుసుధన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, కోశాధికారి గడ్డం సుధాకర్రెడ్డి, ఏలిమినేటి మనీష్ రెడ్డి, బోదనపల్లీ ప్రకాష్ రెడ్డి, కాటేపల్లీ ప్రతాప్ రెడ్డి,మెట్టు సంజీవ రెడ్డి, ,గూడూరు మహేందర్ రెడ్డి, బోయపల్లి శ్రీధర్ రెడ్డి, ఏనుగు.నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- హబ్సిగూడ అక్టోబర్ 2(నిఘా న్యూస్)



గాంధీ జయంతి సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 2న మనం జరుపుకునే గాంధీ జయంతిని ఐక్యరాజ సమితి ప్రకటన తర్వాత ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుంటారు. పోలీసులు ప్రజలకు మంచి సేవలు అందించాలని, దైనందిన జీవితంలో ప్రతిరోజు కొంత సమయం వ్యాయామం తప్పకుండా చేయాలని అప్పుడే శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండి విధులు నిర్వర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.
- నారాయణపేట అక్టోబర్ 2 (నిఘా న్యూస్)



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, అహిం సా వాది మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి బిజెపి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి, శంకర్,రాంరెడ్డి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

*-ముస్తాబాద్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## మహనీయుల అడుగజాడలో నడవాలి

### మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్



**మేడ్చల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ, జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బిజేపే సీనియర్ నాయకులు అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ పిలుపునిచ్చిన విధంగా స్వదేశీ వస్తువులు వాడాలని స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే లాల్ బహదూర్ శాస్త్రి భారత దేశ ఉప ప్రధానిగా ఉంటూ ఎన్నో విశిష్ట కార్యక్రమాలు చేపట్టారు వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని, అందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్ సీనియర్ నాయకులు జైత్వాల కిషన్ చంచల సురేష్, ఆంజనేయులు, బీజేవైఎం అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ సుంకు నవీన్, వినోద్ ప్రవీణ్ ,మండల అమర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టి కాడి నవనీత, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహాత్మా గాంధీ, శాస్త్రికి నివాళులు



**మోత్కూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మోత్కూరు శాఖ గ్రంథాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన కృషిని, అహింసా మార్గంలో ఆంగ్లేయుల పాలనను అంతమొందించిన తీరును, ఇరువురు మహనీయులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ గ్రంథపాలకుడు చిలకమర్రి బాబు చారి, తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్య గిరి, సజ్జనం మనోహర్, యూపీఎస్ ఎస్.ఎం.సీ మాజీ చైర్మన్ దండ్ల కళ్యాణ్, చేపూరి భిక్షం, నిలిగొండ సైదులు, రాము తదితరులు పాల్గొన్నారు.


## సౌడాం గ్రామంలో మంత్రి ఆధ్వర్యంలో గ్రామసభ



**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం కోటబొమ్మాళి మండలం సౌడాం గ్రామంలో మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు గ్రామ సభ నిర్వహించారు. గ్రామాన్ని సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభ నిర్వహించారు. స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్పూర్తిదాయకమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గాంధీ జయంతిని సందర్భంగా మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ గాంధీ సత్యగ్రహమే ఆయుధంగా అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడని కొనియాడారు. యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత, సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన జాతిపిత మహాత్మా గాంధి అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలలో మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వేర్వేరు కేసుల్లో.. నలుగురు నిందితుల రిమాండ్


ఉప్పల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్): ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు వేర్వేరు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఒకరి వద్ద రెండు కిలోల ఎండు గంజాయిని, మరొకరి వద్ద 16 సెల్ ఫోన్ లను, మరో నిందితుడి వద్ద రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. హత్య చేసిన మరో నిందితుని డిమాండ్ తరలించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి తో కలిసి వివరాలు వెల్లడించారు. బీహార్ కి చెందిన లోక్ నాథ్ ప్రధాన్ (19) అనే వ్యక్తి నాచారం లోని కెమికల్ పరిశ్రమలో పనిచేస్తూ సులభంగా డబ్బు సంపాదనకు అలవాటు పడి బీహార్ నుండి 2 కేజీ ల ఎండు గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్న సమయంలో అరెస్ట్ చేసి రిమాండ్ తరలించమన్నారు. ఉప్పల్ మెట్రోరైలు స్టేషన్ దగ్గర భిక్షాటన,లేబర్ పని చేసుకుంటూ జీవిస్తున్న లాలయ్య అనే వ్యక్తి ని అక్కడే భిక్షాటన,లేబర్ పని చేసే రమేష్ అనే వ్యక్తి లాలయ్యను కొట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు రమేష్ ని రిమాండ్ కు తరలించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో మొబైల్ ఫోన్ లు చోరీలు లు జరిగిన 16 మొబైల్ ఫోన్ లు రికవరీ చేసి ఐఎంఈఐ నంబర్ ల ద్వారా 16 మందికి మొబైల్ ఫోన్ లు అందజేశారు. వాటి విలువ సుమారు 3.2 లక్షలు ఉంటుందని తెలిపారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాలు చోరీ చేసే అంబర్ పెట్ కు చెందిన ముదావత్ శంకర్ ని అదుపులోకి తీసుకుని అతని వద్ద లక్షా 20 వేల విలువ కలిగిన 2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు. ఏ సి పి చక్రపాణి కేసులను ఛేదించిన ఎస్ఐలకు పోలీస్ రివార్డులను అందజేశారు. ఈమేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప్పల్ లో గాంధీ విగ్రహం ఆవిష్కరణ

**ఉప్పల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ వార్డు కార్యాలయం ఆవరణంలో కార్పొరేటర్ రజిత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ ఉప్పల్ పుర ప్రముఖుల సమక్షంలో ఉప్పల్ గ్రామ పెద్దలు దుబ్బ నరసింహారెడ్డి కార్పొరేటర్ రజితరెడ్డి లు



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు, వారి త్యాగాల గురించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడుతూ వారు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ పుర ప్రముఖులు దుబ్బా నర్సింహారెడ్డి, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్ సల్ల రాజీ రెడ్డి బజారు జగన్నాథ్ గౌడ్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బిక్కుమళ్ల అంజయ్య గుప్తా తెల్కల మోహన్ రెడ్డి, బిక్కుమళ్ల రమేష్ గుప్తా బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, బాకారం లక్ష్మణ్ రావుల బాలకృష్ణ బోరం పేట మురళి ముదిరాజ్, చింతం వెంకటేష్ రెడ్డి గారి దేవిరెడ్డి కొల్లు బాలరాజ్, సల్ల మల్ల రెడ్డి, జన్ని రఘు గొరిగె ఐల్లయ్య ఈగ ఆంజనేయులు ఆకారపు అరుణ్ పటేల్, ప్రకాష్ రెడ్డి, కొంపల్లి బాలరాజ్, వర్కాల మదన్ గౌడ్, సోమ్ జంగయ్య ఆగం రెడ్డి లూకాస్, గొరిగె నర్సింహా, గొరిగె మహేష్, వల్లపు శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

# జాతిపిత జీవితం అనుసరణీయం

### పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన మున్సిపల్ చైర్మన్ తుమ్మల

**అమీన్ పూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికి అనుసరినియమని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని అమీన్ పూర్ చౌరస్తా లోగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గాంధీ మహాత్ముడు



అనుసరించిన విధానం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జీవితాలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, భిజిలి రాజు, మంజుల ప్రమోద్ రెడ్డి, యూసుఫ్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, సీనియర్ నాయకులు కలప్ప,కొల్లూరి యాదగిరి, దాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి కార్యాలయంలో శాస్త్రి జయంతి వేడుకలు

**ఖమ్మం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నవాబ్ సాహెబ్, ఉమ్మినేని కృష్ణ,ఇమామ్ సాహెబ్, చల్లా రామకృష్ణ రెడ్డి, కానుగుల రాధాకృష్ణ, ధార్న రాజశేఖర్, చింతమళ్ళ గురుమూర్తి, కరాటే వేణు, దుంపల రవి, తోట



ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, విప్లవ్‌కుమార్,జంగిపల్లి ప్రసాద్, ప్రభాకర్, తోట సైదులు, దండా సత్యనారాయణ, సమీరా, కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ బాణోతు శ్రీనివాస్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బజ్జూరి వెంకట్ రెడ్డి , కుక్కల హనుమంత రావు, హఫీజ్, రామ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగా నాయక్,కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, వీరా రెడ్డి, సెట్రాం నాయక్ రాం రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలి

**మేడ్చల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో సాయిబాబా ఆలయ నిర్మాణ పనులు జోరుగా కొనసాగు తున్నట్లుగా ఆలయ చైర్మన్ జీ.వెంకటరమణారెడ్డి (నాని) తెలియజేశారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ గతంలో పూడూరు గ్రామ సర్పంచ్ పనిచేసిన తన తండ్రి జీ.భాస్కర్ రెడ్డి పరుపులబండ వద్ద చిన్నపాటి సాయిబాబా ఆలయాన్ని నిర్మించారని గుర్తుచేశారు. తన తండ్రి నిర్మించిన ఆలయాన్ని అద్భుతంగా నిర్మించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వ మంజూరు చేసిన 1500 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలంలో ఆలయ పునర్నిర్మాణ పనులు గత సంవత్సరం26డిసెంబర్ నాడు భూమి పూజతో ప్రారంభించినట్లు తెలిపారు. మాజీమంత్రి,ఎమ్మెల్యేచామకూర మల్లారెడ్డి రూ. 5లక్షలు, గ్రామానికి చెందిన మరికొంతమంది ఆర్థిక సహాయం అందజేశారని అన్నారు. గ్రామస్తులందరి సహకారంతో ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి అవరోధాలు లేకుండా మేస్త్రీల చేత అద్భుతమైన డిజైన్లతో నిర్మాణ పనులు కొనసాగుతు న్నాయని చెప్పరు. గ్రామ పురోహితుడు కాలగ వెంకట్ శర్మ పర్యవేక్షణలో వారి



పలుసూచనలుసలహాలుతీసుకుంటూనిర్మాణాన్నిచేపడుతున్నామని పేర్కొన్నారు. దాదాపుగా 80 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయని మేలు రకమైనపాలరాతితోచేసిన సాయిబాబా, వినాయకుడు, దత్తాత్రేయ విగ్రహాలను ప్రతిష్టించి వీలైనంత తొందరగా ఆలయాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.

## ముఖ్యమంత్రిని తిట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

### ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రామంతపూర్ కేసీఆర్ నగర్ లో ఉన్న ఇండ్లు హైడ్రా పేరు తో పోతాయని పేద ప్రజలను రెచ్చగొడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బూతులు తిడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఉప్పల్‌పోలీస్ స్టేషన్ లో సిఐ ఎలక్షన్ రెడ్డికి బుధవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బూతులు తిడుతున్న వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై ఉప్పల్ పోలీస్ స్టేషన్ సిఐ ఎలక్షన్ రెడ్డి స్పందిస్తూ ముఖ్యమంత్రిని బూతు మాటలు తిడుతున్న వ్యక్తుల ఎంతటి వారైనా సరే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లఘుసాలి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ షకీల్, మహమ్మద్ రజాక్, మహ్మద్ ఆబేద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**ముస్తాబాద్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జెల రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, అహింసా వాది మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్న ఆయనవిగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జాతి పిత మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాజీజెడ్పిటిసిగుండం నర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, వెల్మల రాంరెడ్డి,సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, ఆరుట్ల మహేష్ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్రెడ్డి, కొండల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు రంజాన్ నరేష్, జిల్లా ఎన్ఎస్ యూ ఐ నాయకులు మిరుదొడ్డి భాను, బీసీ సెల్ శీల ప్రశాంత్, తాళ్ళ విజయ్, శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్సాని దేవయ్య, తెర్లుమద్ది డైరెక్టర్ శ్రీకాంత్, మద్దికుంట కొండయ్య, పోతారం నవీన్, సోషల్ మీడియా వంశీ,మహేష్, (నయీం) నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో గాంధీజీ జయంతి వేడుకలు



**మేడ్చల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతి పితా, మహాత్మా గాంధీ జయంతి సంధర్భంగా మేడ్చల్ పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాటాన్ని మహాత్మా గాంధీ జీవితాన్ని విడదీసి చూడలేమని అన్నారు. భారతీయులందరిని ఏక తాటి పైకి తీసుకువచ్చి అహింసామార్గంలోదేశానికిస్వతంత్రాన్ని అంధించడం లో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్మా గాంధీ నూలు వడుకుతూ, మురికివాడలు శుభ్రం చేస్తూ సామాన్యులలో సామాన్యుడిగా కలిసి పోయి స్వాతంత్ర్య పోరాటాన్ని నిర్మించారన్నారు. సత్యం అహింస అనే ఆయుదాలతో ప్రపంచానికి కొత్త దారిని చూపిన మహాత్ముడు 20 వ శతాబ్ధంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు,కొ ఆప్షన్ మెంబర్లు,ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై ఆరోపణలు చేస్తే సహించం

### బిఆర్ఎస్ ముథోల్ సమన్వయ కమిటి సభ్యులు డా.కిరణ్

**లోకేశ్వరం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి కేటీఆర్పై మంత్రి కొండా సురేఖ నిరాదరణ ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి నిరాదరణ ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటి సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్ పేర్కొన్నారు. బుధవారం భైంసాలో మాట్లాడారు. నాగచైతన్య, సమంత విడాకులకు కేటీఆర్ ఎలా కారణమవుతారని, ఇలాంటి ఆరోపణలు చేసే ముందు ఒకటికి వంద సార్లు ఆలోచించుకోవాలన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ దేవాలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారుపై ప్రజా వ్యతిరేకత మొదలైందని, వచ్చేది మళ్లీ బీఆర్ఎస్ సర్కారు వచ్చి తీరుతుందన్నారు. కాంగ్రెస్ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి రాకపోవడం బాధకరమన్నారు. నిరాదరణ ఆరోపణలు చేసిన మంత్రి సురేఖ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఆయనపై చేసిన ఆరోపణలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.



టిఎస్ ఆర్ టిసిలో కంట్రోలర్ గా పనిచేసి పదవి విరమణ పొందిన గోల్నాక జైస్వాల్ గార్డెన్ నివాసి నోముల స్వామి గౌడ్ ను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజులు పాల్గొని స్వామిని శాలువాతో పూలమాలలతో సత్కరించారు.

*-గోల్నాక, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## దొంగలున్నారు జాగ్రత్త: సీఐ



**లోకేశ్వరం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** దొంగలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భైంసా పట్టణ సీఐ గోపీనాథ్ అన్నారు. పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో దొంగలు వారి చేతివాటం చూపించే అవకాశముందన్నారు. ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకొని వారికి మాయ మాటలు చెప్పి విలువైన ఆభరణాలు ఎత్తుకెళు న్నారన్నారు. పట్టణంలో బైక్ పై తిరుగుతున్న అనుమానితుల సీసీ ఫుటేజ్ ఫోటోలను విడుదల చేశారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఏక్తా 86 అధ్వర్యంలో పండ్ల పంపిణీ

### జాతిపిత మహాత్మునికి ఘన నివాళి



**పటాన్ చెరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ఏక్తా 86 సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 155 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పటాన్ చెరు గాంధీ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఏక్తా 86 సభ్యులు, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వతంత్రం తీసుకువచ్చిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహాత్ముడి బాటలో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఏక్తా 86 అధ్యక్షుడు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు శ్యామ్, కార్యనిర్వాహక కార్యదర్శి దప్పు యాదయ్య, కోశాధికారి సిహెచ్ వీరప్ప, మాజీ అధ్యక్షుడు ఆర్.మురలీధర్ వర్మ, ప్రచార కార్యదర్శి దుబాయ్ లక్ష్మణ్, సభ్యులు ఎం.కుమార్ యాదవ్, ఎస్.శ్రీనివాసరావు, జుట్టు మల్లేష్ యాదవ్, కొమరగూడెం వెంకటేష్, నీల శ్రీనివాస్, కోమటి రమేష్, డి.సత్యనారాయణ, అబ్దుల్ ఖధీర్, కుమ్మరి శ్రీనివాస్, హనుమంతరావు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్ లో బతుకమ్మ సంబరాలు



**మేడ్చల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కిష్టాపూర్ ఇంద్ర నగర్ కాలనీలో తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు తంగేడు, గునుగు, బంతి పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో మహాత్ముడి జయంతి వేడుకలు



**కాప్రా, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** గాంధీ జయంతి సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయంలో డీసీ జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మాగాంధీ. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అనే సామాన్య వ్యక్తి మహాత్ముడిగా ఎదిగిన మహెూన్నత వ్యక్తి గాంధీ అన్నారు. అహింస అనే ఆయుధంతో బ్రిటీషర్లను దేశం నుంచి తరిమికొట్టిన యోధుడు. భారత దేశానికే కాకుండ యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత జాతి పిత మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నారు. మహాత్ముడి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళీలు అర్పించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి.. 45 లక్షలు ఎగ్గొట్టిన రాచమల్లు అనుచరులు

### దసరా ఎగ్జిబిషన్లో గజిట్ ప్రకారమే రేట్లు పెట్టాలి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు లో దసరా సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ లో దోచుకునే స్థితి ఇక నుండి స్వస్తి చెప్పాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయ దశమి వేడుకలకు దేశంలోనే రెండో మైసూరుగా ప్రసిద్ధిగాంచిన ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో ఎంతో ప్రాముఖ్యమైనది ఎగ్జిబిషన్ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్సరాలుగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎగ్జిబిషన్లో చేసిన అరాచకం అతా ఇంతా కాదన్నారు. రాచమల్లు అనుచరులు ఎగ్జిబిషన్ వేలం పాట పాడి 45 లక్షలు మున్సిపాలిటీకి ఎగర గొట్టారని ఆరోపించారు. ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వం మీద గాని విమర్శలు చేయడం సరికాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వం మీద సహేతుకమైన విమర్శలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మున్సిపాలిటీ గెజిట్ లొ పాడిన రేట్ల ప్రకారమే అమ్మాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసారు.

# ప్రపంచానికే ఆత్మీయుడిగా నిలిచిన మహాత్ముడు

### హెూమియోపతి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎన్.లింగరాజు



**రామంతాపూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజీలో బుధవారం గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి హెూమియోపతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, ఆయుష్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. లింగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింసలే ఆయుధాలుగా చేసుకుని బ్రిటీష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాతంత్రాన్ని అందించి చరిత్రలోనే గొప్ప వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు. మహాత్మా గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తుచేశారు. అలాంటి మహనీయుని ఆలోచనలు, సంస్కరణలు మన అందరికీ ఆదర్శప్రాయమని ఆయన అడుగుజాడల్లో అందరూ ముందుకు సాగాలని భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చిన మహాత్మ గాంధీజి ప్రపంచానికే ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి,పీజీ ఇంచార్జి రజిని చందర్ ఏవి రాజేశ్వరరావు, సూపరిండెంట్ విజయ, రీసెర్చ్ ఆఫీసర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ సిపిఎం కార్యదర్శిగా బాలయ్య



**రామంతాపూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ లోని ఇందిరానగర్ శాఖ మహాసభ జరిగింది. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా వి బాలయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. వినోద, ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జి వెంకన్న, ఇందిరానగర్ శాఖ కార్యదర్శి ఎన్నికైన వి బాలయ్యలు మాట్లాడుతూ సమస్త సమస్యల పరిష్కారమూలం కమ్యూనిజం మాత్రమే అని ప్రజాసమస్యల పరిష్కారం చూపడంలో సిపిఎం పార్టీ ముందుండి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో రామంతపూర్ డివిజన్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ మహాసభ ప్రణాళిక రూపొందించుకుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ నాయకులు చార్లెస్, చలపతిరావు, రామాంజనేయులు, శ్రీనివాస్, ఉప్పల్ సర్కిల్ కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్



**తూప్రాన్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి అధ్యక్షతన మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం చేశారు. వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటీషన్ యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. తదనంతరం శానిటేషన్ విభాగం యందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్కర్లకు ఉత్తమ ఎంప్లాయ్ గా అవార్డులు ఇచ్చి సత్కరించడం జరిగింది. తదనంతరం తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలోని వినాయక నగర్, హైదర్ గూడలోని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదనంతరం 16వ వార్డులో వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ కాజా మొయిజుద్దీన్ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్త, శ్రీశైలంగౌడ్ భగవాన్ రెడ్డి, కొడిప్యక నారాయణ గుప్తా, జిఎంఆర్ సంస్థ అధికారులు, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, బొల్లు నాగులు, విద్యార్థులు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పుర ప్రముఖులు పట్టణ ప్రజలు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించే దసరా ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై ఆయా దేవాలయాలను పరిశీలించిన అనంతరం పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సమీక్ష నిర్వహించారు. జిల్లా లోని ప్రొద్దుటూరు పట్టణంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్.పి.వి.హర్షవర్ధన్ రాజు పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. అమ్మవారిశాల, శివాలయం, కొర్రపాడు రోడ్డు లోని జమ్మి చెట్టు, ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతాలను సందర్శించారు. అనంతరం ప్రొద్దుటూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు డి.ఎస్.పి భక్తవత్సలం కు జిల్లా ఎస్.పి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా ట్రాఫిక్ కు అవాంతరం లేకుండా చూడాలని ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. నవరాత్రుల నేపథ్యంలో ఎక్కువగా మహిళలు వచ్చే అవకాశమున్న నేపథ్యంలో దొంగతనాలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. సి.సి కెమెరాల ఏర్పాటుతో పాటు క్రైమ్ పార్టీలతో నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిర్వాహకులతో మాట్లాడి తగిన చర్యలు చేపట్టేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యు. వెంకటకుమార్, ప్రొద్దుటూరు వన్ టౌన్ సి.ఐ.రామకృష్ణారెడ్డి, టూ టౌన్ సి.ఐ యుగంధర్, త్రీ టౌన్ సి.ఐ.గోవింద రెడ్డి, రూరల్ సి.ఐ.బాల మద్దిలేటి, సిబ్బంది పాల్గొన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పరిధిలో జీవిపి పాయింట్ లు తొలగించిన ప్రాంతంలో ముగ్గులు వేసి బతుకమ్మ పాటలు ఆడారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను సన్మానించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## మున్సిపల్ కార్మికులకు... బెస్ట్ శానిటేషన్ వర్కర్ అవార్డు




**తూప్రాన్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారుల సంస్థ ఆదేశాల మేరకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ సౌజన్యంతో గతవారం నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 155వ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధులు తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో పాలకవర్గ మండలి సభ్యులు, జిఎంఆర్ సిబ్బంది విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ నిర్వహిస్తున్న మున్సిపల్ సిబ్బందిలో 12 మందికి బెస్ట్ శానిటేషన్ వర్కర్ అవార్డు 2024 జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఫౌండేషన్ వారు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మామిళ్ళ జ్యోతి, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కమిషనర్ కాజా మొయినుద్దీన్, శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు పల్లెర్ల రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములకొండలో గాంధీ జయంతి ఉత్సవాలు



**వలిగొండ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** వేములకొండ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్కే రసూల్ ఎలగందుల కృష్ణమూర్తి పులిపలుపుల రాములు, జంగం రాములు, గుండు నరసింహ, బత్తుల అచ్చయ్య, సాదుల రంగయ్య, సాదుల వీరయ్య, బోద్రబోయిన చక్రం, బీసు సతీష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాచకొండలో డీజే పై నిషేధం

### రాచకొండ కమీషనర్ సుదీర్ బాబు




**మల్కాజిగిరి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందని కమిషనర్ తెలిపారు.

## సాగర తీరాన స్వచ్ఛతా హీ సేవ




**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** భారత ప్రభుత్వం క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సౌజన్యంతోనిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం బావనపాడు పంచాయతీలో సాగర తీరానా పరిశుభ్రతా కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ నాయకులు బై తులసీదాసు మాట్లాడుతూ సముద్ర తీరంలో చెత్త వేసి అపరిశుభ్రం చేయడం మనకే మంచిదికాదని, ప్రభుత్వం వారు మంచి కార్యక్రమాలని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు కొయ్యాన మధు,రేవతి మరియు యువకులు వదలమధన్మోహన్,పరమేష్,రేవతిపతి,చంద్రయ్య, వినోద్పాల్గొన్నారు.



గాంధీ జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, స్వామి, కల్లూరి శ్యామ్ పాల్గొన్నారు.

*-చిలుకా నగర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## గోఖలే నగర్ లో స్వచ్ఛ భారత్

### పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన కార్పొరేటర్



**హబ్సిగూడ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన వెంకట్ రెడ్డి నగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి గోఖలేనగర్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిహెచ్ఎంసిలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికురాలు జయమ్మ,రేణుక,లక్ష్మమ్మ,లను శాలువాతో సత్కరించి పూలమాలవేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, పూజారి సోమయ్య గౌడ్, అల్కాపురి సురేష్,సౌడం మహేష్, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చూపిన బాటలో నడవాలి

### డాక్టర్.వాసిరెడ్డి రామనాథం



**మధిర, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** స్వాతంత్ర్య సమర యోధుడు,జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు మధిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు గాంధీ చిత్రపటానికి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల చేసి నివాళులర్పించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంత రావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ, రాష్ట్ర నాయకులు చేకూర్ శేఖర్ బాబు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరావు,కోనేరు రాణి, పాశం రామనాథం, గద్దం రమేష్, వాసిరెడ్డి ఈశ్వరరావు, అంగడాల గోపి అంగడాల పార్వతి,చెన్నం స్వామి, వీరవెల్లి కోటేశ్వరరావు, గద్దం మల్లికార్జున,కేశవపట్నం రామయ్య, చట్టు వెంకటేశ్వర్లు, బి.రాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**దమ్మపేట, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్న సంఘటన దమ్మపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దమ్మపేట మండలం నాచారం పరిధిలోని ముగ్గు గుట్ట అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం ముగ్గు గుట్టపై మాటువేసి పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం, 52 పేక ముక్కలతో పాటు 33,330 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్టు దమ్మపేట పోలీసులు తెలిపారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

### రెండు రోజులుగా ఇంట్లోనే ఉన్న శవం



**తాండూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని క్యాద్గిరా గ్రామానికి చెందిన హరిజన్ కాశప్ప అనారోగ్యంతో మరణించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రెండు రోజులుగా మృతదేహాన్ని ఇంట్లో ఉంచుకుని బాధపడుతున్నారు. బుధవారం ఇట్టి విషయం తెలుసుకున్న ఆర్బిఎల్ అధినేత, కాంగ్రెస్ నాయకులు బి.శ్రీనివాస్ రెడ్డి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించి, గ్రామస్తుల చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాహాయం అందజేశారు. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య సైతం ఆర్థిక సహాయం అందించారు. ఇందుకు కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డికి, మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛతలో ఇండోర్ సిటీ ఆదర్శం

### మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్

**మల్కాజిగిరి, అక్టోబర్ 2 (గాంధీ జయంతి):** గాంధీ జయంతి సందర్భంగా మౌలాలి డివిజన్ లోని గీతా నగర్ లో శానిటేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు, మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్, లావణ్య హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ ఎక్కడ స్వచ్ఛత ఉండదో అక్కడ భగవంతుడు ఉంటాడని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ఉన్న తృప్తి మరి ఇంకా దేనిలో దొరకదని చెప్పారు. రాము జరిపిన స్టడీ టూర్లో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ గురించి కార్పొరేటర్ చెబుతూ ఇండోర్ నగరానికి ఏడుసార్లు క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు వచ్చింది అన్నారు. దానికి వాళ్లుచేసిన కృషి, ప్రజల భాగస్వామ్యంతో ఏ విధంగా ఇండోర్ సిటీని పరిశుభ్రంగా ఉంచడం జరిగిందో వివరించారు. ఇండోర్ ప్రజలకు ఆరు రకాల వేస్ట్ అంటే ఏమిటో తెలుసు. వ్యర్థాలను ఆరు రకాలుగా విభజించి ఉదయం వచ్చే




పారిశుద్ధ్య సిబ్బందికి ఇస్తారు. దీని ద్వారా రోడ్లపై చెత్త ఉండదు. అదేవిధంగా సేకరించిన చెత్తను ఏ విధంగా బయో చెత్త, డ్రై చెత్త అనే విభజించి, బయో చెత్త నుంచి సిఎన్ జీ గ్యాస్ తయారు చేస్తారని ఆమె ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గీతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాలోతు శంకర్, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం, రావినారాయణరెడ్డి కాలనీ ఫెస్-3 భూదాన్ భూమి భూ పోరాట కేంద్రంలో బుధవారం మహాత్మ గాంధీ 155వ జయంతి సందర్భంగా సర్వసేవా సంఘ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ సైదులు ముదిరాజ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్రం సర్వసేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి ఆందోజు రవీంద్రచారి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గాన్ని ఆయుధంగా మలుచుకొని భారతమాత దాస్య శృంఖలాలు నుండి విడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. దేశ స్వాతంత్రాన్ని సాధించిన మహనీయులలో మాత్మ గాంధీ ప్రత్యేకమని అర్ధరాత్రి మహిళ ఒంటరిగా క్షేమంగా ఇంటికి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి అజ్మీర హరిసింగ్ నాయక్, చిర్ర శేఖర్ కేతరాజు నర్సింహా, దేవమ్మ, చాకలి నర్సింహా, వీరేష్, శోభన్, వినోద్ నాయక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారంలో గాంధీ జయంతి వేడుకలు



**ఏటూరు నాగారం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయనవిగ్రహానికిపూలమాలలువేసిఘననివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ భారతదేశంలో గాంధీ జయంతిని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు, మహిళలు ఎంతో గొప్పగా జరుపుకుంటారని, ఆయనది దేశ స్వాతంత్ర్య పోరాటంలో మరువలేని కీలక పాత్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్,మండల నాయకులు సలీం,జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,మండల అధికార ప్రతినిధి కూరపాటి వేణు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన ఎల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వి.నర్సింగరావు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గౌస్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్ యాదవ్, టౌన్ అధ్యక్షులు ఎండి. సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యస్.శ్రీనివాస్, మండలకోఆర్డినేటర్గేకురుభాగ్య,బంటుఉదయ,మణిబోతుల మంజుల, శివాలయం కమిటీ చైర్మన్ మదుగూరి ప్రసాద్,మండల నాయకులు రమేష్, హన్మంత్, నెగరికంటి ముతేష్,సర్దార్ పాషా,మాధవ్, పొలెబోయిన గోపాల్, చౌలం వికాస్,చెన్నై రాంబాబు, గంపల శివ వంగపండ్ల రవియాదవ్,సింగిరెడ్డి శ్రీరాములు ప్రశాంత్, తదితర కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాకాలలో ఘనంగా గాంధీ జయంతి



**చంద్రగిరి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు,క్లాప్ మిత్రను పాకాల సర్పంచ్ కస్తూరి,ఈఓ మోతిల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.పాకాల పెన్షన్ కార్యాలయంలో బుధవారం పాకాల ప్లాటినం లైన్స్ క్లబ్ అధ్యక్షుడు తులసిరామన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి 155వ గాంధీజీ జయంతిని జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎం.కుమారస్వామి నాయుడు,పాకాల సర్పంచ్ కస్తూరి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ ముఖ్యమైన పాత్ర పోషించారని పేర్కొన్నారు.1922లో సహాయ నిరాకరణ ఉద్యమం, 1930లో సాల్ట్ మార్చ్,స్వాతంత్ర్య పోరాటంలో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో దేశాన్ని నడిపించాడని తెలిపారు.దక్షిణాఫ్రికాలో పౌర హక్కుల ఉద్యమంలో నాయకుడు కీలక పాత్ర పోషించి,వారికి న్యాయం,సమానత్వ హక్కును కల్పించినందున,అతని పోరాటం భారతదేశానికి మాత్రమే పరిమితం కాదని, మహాత్మా గాంధీ పుట్టినరోజు అక్టోబర్ 2 జాతీయ సెలవుదినం, ప్రపంచవ్యాప్తం అంతర్జాతీయ అహింసా దినంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. గాంధీజీ ఆదర్శాన్ని స్వాతంత్ర సమరంలో అహింసతో భారతదేశానికి గొప్ప నాయకుడుగా నిలిచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో జయరామ్ నాయుడు,మునస్వామి నాయుడు, జీవి ప్రసాద్, నారాయణరావు, విశ్రాంత ఉద్యోగులు,పాల్గొన్నారు.

## మహాత్ముడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** భారత జాతి పిత మాహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి నియోజక వర్గం శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. శాంతి అహింస, సత్యం లను పాటిస్తూ ప్రపంచాన్నే మేలు కొల్పిన మహనీయుడు మన జాతి పిత మహాత్మా గాంధీ అని వారి సేవలను స్మరించుకున్నారు. గాంధేయ మార్గాల్లో పయనించి ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చాయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, హబీబుద్దీన్, రాజు సింగ్, సురేష్, రేవంత్ తదితరులున్నారు.

## కోరుకొండలో గాంధీ జయంతి వేడుకలు



**కోరుకొండ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గం లో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్రాన్ని అందించిన జాతి పిత మహాత్మా గాంధీజీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా బొండాడ చందు, ఓలేటి సూర్యనారాయణ మూర్తి, గ్రంధి కాసి విశ్వనాధం, కప్పల స్వామి, సత్యవరపు రాజా పండు, కటకం స్వరూప్ కామిశెట్టి దొరబాబు తదితరులు పాల్గొని కోరుకొండ బస్టాండ్ కు దలిలో ఉన్న మహాత్మా గాంధీజీ, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ చెందిన బీఆర్ఎస్ నాయకుడు సాదు పరమేష్ మైనంపల్లి హను మంతరావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి.కే.శీను ఫరీద్,వైనాళ ప్రవీణ్, కన్నె మల్ల నాగరాజు వెంకటేశ్వరరావు వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

*-మల్కాజిగిరి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## మల్కాజిగిరిలో ఘనంగా గాంధీ జయంతి

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** గాంధీ జయంతి సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ పార్కులో ఉన్న మహాత్ముడి విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ జి ఎన్ వి సతీష్ కుమార్ పిట్టల శ్రీనివాస్ రాందాస్ సంతోష్ ముదిరాజ్ జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్ చెన్నారెడ్డి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు సత్యనారాయణ ఉమేష్ సింగ్ సురేష్ సింగ్ కన్నె మల్ల నాగరాజు ధర్మేష్ యాదవ్ సందీప్ గౌడ్ రఘు యాదవ్ చంకు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు పిట్టల నాగరాజు, సయ్యద్ మబ్బు,ఫరీద్, సనాది శంకర్, బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సాధించిన శాంతి



**వికారాబాద్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మొయినాబాద్ మండల కేంద్రానికి చెందిన వడ్ల శాంతి భర్త ఫార్మసిస్ట్ (ఆర్ బి ఎస్ కే) కాంట్రాక్ట్ పద్ధతిన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే వడ్ల శాంతి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ డీఎస్సీలో పరీక్షలు రాయగా రెండు ఉద్యోగాలకు అర్హత సాధించారు. రెండు ఉద్యోగాలకు అర్హత సాధించడం గర్వించదగ్గ విషయమని ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకటి ఎస్జిటి ఉపాధ్యాయులుగా, రెండవది తెలుగు పండిత్ గా ఉద్యోగం సాధించారు.

# లక్షల ఉపకార వేతనాలు అందజేత

### ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక వేడుకలు

**పూతలపట్టు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మంగళ్ విద్యాలయం పేటమిట్ట గ్రామము నందు 49వ శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన ఎంతో మంది పేద విద్యార్థుల కోసం డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు శ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి అందులో ఎంతో మంది దాతలను భాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ, బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు 40 లక్షల రూపాయలు ఉపకార వేతనాలను అందించారు. ఈ సందర్భంగా గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ఇటీవల తాను రాసిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆ పుస్తకం మొదటి ముద్రణలోని ఐదు వేల పుస్తకాలు అమ్ముడయ్యాయి. ఆ పుస్తకాల ద్వారా వచ్చిన నగదును అక్షరాల 50 లక్షల రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆ మొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు ఐదువేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు. ఇందులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డబ్బులు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని దీవిస్తున్నానని తెలిపారు. అమర్ రాజా సంస్థల అధినేత గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా 1968లో 1000 రూపాయల పెట్టుబడితో ఈ ట్రస్ట్ ను స్థాపించగా నేడు 10 కోట్ల వరకు చేరిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు. ఈ ట్రస్ట్ కు విరాళాలు అందజేస్తున్న దాతలకు



కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు అయిన డాక్టర్ గౌరనేని రమాదేవి మాట్లాడుతూ లబ్ధి పొందిన విద్యార్థులందరూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మాజీ టిటిడి జేఈవో కె.యస్.శ్రీనివాస రాజు మాట్లాడుతూ వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్న గల్లా కుటుంబాన్ని ముందుగా అభినందించారు. పిఇఎస్ విశ్వవిద్యాలయ ఛాన్స్ లర్ జవహర్ దొరస్వామి మాట్లాడుతూ గల్లా రామచంద్ర నాయుడు పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించి ఉపకార వేతనాలు అందించడం ఎంతో ప్రశంసనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత నామిని సుబ్రమణ్యం, ఈ సంస్థ కార్యదర్శి గల్లా విజయ నాయుడు, కార్యవర్గ సభ్యులైన మహదేవ నాయుడు సతీష్ రాళ్ళపల్లి, గల్లా రాజశేఖర్, బాలాజీ కిరణ్ ఉమాకాంత్, పేటమిట్ట గ్రామ సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, దాతలు, పుర ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పార్కులో మొక్కలు నాటిన చంద్రారెడ్డి



**నాగారం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘ పరిధిలోని 14వ వార్డు సూర్య నగర్ కాలనీ పార్క్ లో స్వచ్ఛత హి సేవ లో భాగంగా బుధవారం మా కా నామ్ ఏక్ పేడ్ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి సూర్య ఎన్క్లేవ్ పార్కు నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 14 వ వార్డ్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం రఘు, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడపలో గాంధీ జయంతి వేడుకలు



**కడప, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** నగరంలోని వన్ టౌన్ సర్కిల్లో ఉన్న గాధీ విగ్రహానికి బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ బాపూజీ అసలు పేరు మోహన్ దాస్ కరం చంద్ గాంధీ 1869 అక్టోబరు 2 వ తేదీన గుజరాత్ పోర్బందర్ లో పుట్టారు. ఆయన తండ్రి పోర్బందర్లో రాజకీయ నాయకుడు, తల్లి పుతలీ బాయి ఉత్తమ గృహిణి. గాంధీజీ ఒక సామాన్య విద్యార్థి. తండ్రి క్రమశిక్షణ పెంపకం, అలాగే చిన్నతనంలో చూసిన సత్య హరిశ్చంద్ర నాటకం అతని వ్యక్తిత్వంపై ప్రభావం చూపాయని తెలిపారు.

## ముస్తాబైన అమ్మవారి ఆలయం



**లోకేశ్వరం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మండలం కనకాపూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గ దేవి కి దసరా ఉత్సవాలకు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.వివిధ గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి రానున్నారు. తొమ్మిది రోజుల్లో రోజుకో రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ తొమ్మిది రోజుల పాటు భక్తులకు శ్రీ కనక దుర్గ దేవి శరనవరాత్రి ఉత్సవాలు కొనసాగుతాయని చివరి రోజు అన్నదానం ఉంటుందని అధికారులు తెలిపారు.

### డా.రాజేశ్వరికి యోగా ప్రతినిధుల సన్మానం



**వరంగల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట స్థానిక వైద్య నిపుణులు డాక్టర్.కె.రాజేశ్వరి ఇటీవల పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రంగసాయిపేటలో డాక్టర్ రాజేశ్వరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్ర శేఖర్ ఆర్య, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కమలకర్, కోశాధికారి పాకాల రవీందర్, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, శ్రీధర్, శ్రీనివాస్, కోట రజిత, పాషా, ప్రేమలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కంద్ర వీధిలో డ్రైనేజీ పొంగు



### సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి

**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** టెక్కలి కంద్ర వీధిలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు గత కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పాలకులకు పట్టడం లేదని, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కోత మధుసూదన్ రావు ఒక ప్రకటనలో విమర్శించారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక కంద్ర వీధిలో పర్యటించిన వారికి డ్రైనేజీ పేరుకు పోయిన మురుగునీరు వీధి మొత్తం కనిపించడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. సంవత్సర కాలంగా తాము విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవటం లేదని, ఎన్నికలు పూర్తయిన వెంటనే తమ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేతలు ప్రస్తుతం కనబడటం లేదని స్థానికులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. తమ వీధి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వారు కాంగ్రెస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటన చేస్తూ కంద్ర వీధి డ్రైనేజీలో చెత్త పేరుకు పోవడానికి స్థానికంగా ఉన్న ఒక కుటీరపరిశ్రమ కారణమని, ఆ పరిశ్రమ నుండి వచ్చే వ్యర్థాల్ని దూరంగా తరలించమని పరిశ్రమ యజమానులకు పంచాయతీ అధికారులు చెప్పాలని, కంద్ర వీధి డ్రైనేజీని తక్షణం శుభ్రం చేయాలని పంచాయతీ అధికారులను కోరారు. కాంగ్రెస్ నాయకులు పొట్నూరు ఆనందరావు, డి.ఉమామహేశ్వరరావు, బి.ప్రభుదేవా బి.జోగారావు, డి.వెంకట్రావు, భరత్ కుమార్, కే.శంకర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మహాత్మ గాంధీ, ఎల్బీ శాస్త్రి సేవలు మరువ లేనివి

### మార్కెట్ కమిటి చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు కార్యాలయం ముందు మార్కెట్ కమిటి చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ గౌని ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలు గుర్తించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని, స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మార్కెట్ కమిటి చైర్మన్ గౌని ప్రమోదిని అన్నారు. మహాత్మ గాంధీ చూపిన మార్గం శాంతి అహింస అనేవి ప్రజలను ఎన్నటికీ తప్పుదోవ పట్టించకుండా చూసే గొప్ప మార్గ నిర్దేశాలని ఆయన అన్నారు. కానీ ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీని తక్కువ చేసే విధంగా కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహాత్మా గాంధీని తక్కువ చేసి గాంధీని చంపిన గాడ్సేను గొప్ప వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని, దానిని ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి ప్రధానిగా ఎన్నో సేవలు చేశారని దేశం ఆర్థికంగా బలపడుతూ ముందుకు వెళ్లడానికి ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారని, వారిద్దరి సేవలు ఎన్నటికీ మరువ లేనివని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతే రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రంజిత్ కుమార్, గౌని యుగేందర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మన్నెం, మాజీ డైరెక్టర్ రాములు, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ పరిధిలోనీ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కాలనీలోని మహిళలు పిల్లలు సంతోషంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తదితరులు సహకారాలు అందించారు.**

*-పర్వతాపూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):*

## పిఎంసిలో గాంధీ జయంతి వేడుకలు

**మేడిపల్లి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునఃసమీక్షించుకోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్, శంకర్ రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ లో గాంధీ జయంతి వేడుకలు



**బోడుప్పల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్ నాయకత్వంలో బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి బాపూజీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ దేశానికీ అందించిన సేవలు, స్వాతంత్ర్యం కోసం పోరాడిన తీరును గుర్తుచేసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించి పారిశుధ్య నిర్వహణలో కార్మికుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ స్రవంతి గౌడ్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# దొరికిన దేవాలయాల చోరీల దొంగలు

### సుమారు 91.38 లక్షల కేసు సొత్తు రికవరీ

### జిల్లా ఎస్పీ శ కెవి మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం సబ్ డివిజన్ కు సంబంధించి,ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన టెంపుల్ నేరాలకు సంబంధించి ఐదుగురు ముద్దాయిలని అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయా కేసు పూర్వాపరాలు, సాధ్యాసాధ్యాలు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. నిందితులు జిల్లాలో 2021-24 సంవత్సరాల మధ్య కాలంలో శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా 32 టెంపుల్ నేరాలు,3 రైస్ మిల్లిలు నేరాలు, 4 నివాస గృహాలు నేరాలతో మొత్తం 39 నేరాలు చేశారు. అంతకాకుండా వైజాగ్ లో ఒక నేరం,కోనసీమ జిల్లాలో ఒక నేరం, తెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో రెండు నేరాలు మొత్తానికి 43 నేరాల్లో ముద్దాయిలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. 692 గ్రామాల బంగారు ఆభరణాలు, 52కేజీల 880 గ్రామాల వెండి ఆభరణాలు (వస్తువులు) సుమారు 3.38,570 రూపాయలు నగదు, నాలుగు మోటర్ బైక్ లు, రెండు కట్టర్స్, క్రౌ బార్స్ స్వాదీనం చేయడం జరిగింది. మొత్తం వాటి విలువ సుమారు 91.38 లక్షలు. ఈ కేసుల్లో మరో నలుగురు ముద్దాయిలు కోనసీమ జిల్లాలో అరెస్టు కాబడి ఉన్నారని అక్కడ ఒక కారుని స్వాదీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ముద్దాయిలు సీసీ కెమెరాలు లేని టెంపుల్స్ పై దృష్టిసారించి



దొంగతనాలు చేయడం జరుగుతుందని ఒకవేళ సీసీ కెమెరాలు ఉన్న ఎడల కట్టర్స్ ను ఇతర పరికరాలను ఉపయోగించి నేరాలు చేస్తుంటారని తెలిపారు. సీసీ కెమెరాల డివిఆర్ లను ఎత్తుకుపోయి నీటిలో పడి వేస్తుంటారు.జన సమూహం లేని టెంపుల్స్ ను రక్కి చేసి నేరాలకు పాల్పడుతుంటారని తెలిపారు. వీరు పొందూరు మండలం నందివాడ గ్రామంలో దుర్గామాత టెంపుల్, ఎచ్చెర్ల మండలంలో శ్రీ చక్ర టెంపుల్, కోటబొమ్మలి మండలంలో సాయిబాబా టెంపుల్, శివాలయం,గార మండలంలో శ్రీ వెంకటేశ్వర, సాయి భాభ టెంపుల్, శ్రీకాకుళం టౌన్ లో అమ్మవారి టెంపుల్ తో పాటు పలు టెంపుల్ లో నేరాలు చేయడం జరిగింది. ముద్దాయిలు ఎక్కువగా శ్రీకాకుళం జిల్లాలో సీతంపేట, ఎల్.ఎన్. పేట, హిరమండలం, తెలంగాణ రాష్ట్రం మెదక్ జిల్లాకు చెందిన ఒక ముద్దాయి ఉన్నారని అన్నారు. దేవాలయాలు, టెంపుల్, వ్యాపార సముదాయాలు, గృహ సముదాయాలు వద్ద ప్రజలు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దేవాలయాల్లో ఉన్న ఆభరణాలు,హుండీలో నగదును భద్ర పరుచుకోవాలని,అవసరమైతే గార్డుతో భద్రత పెంచుకోవాలని సూచించారు.పై కేసులను చేధించడంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను పట్టుకోవడం గాని, భారీ స్థాయిలో కేసు ప్రాపర్టీ స్వాధీనపరచడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సిహెచ్ వివేకానంద,జేఆర్ పురం సీఐ అవతారం, నరసన్నపేట సీఐ జే శ్రీనివాసరావు,ఎచ్చెర్ల ఎస్సై సందీప్ కుమార్,లావేరు ఎస్సై లక్ష్మణరావు, వజ్రపు కొత్తూరు ఎస్సై నిహార్ ,సిసిఎస్ ఎస్ఐ వెంకటరావుతో పాటు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# మాజీ మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్న ఎమ్మెల్యే

**పెబ్బేరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** వనపర్తి నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నో కబ్జాలు చేశారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఎంతోమందిని వేధించిన విషయం ప్రజలకు తెలిసిన విషయమే. మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని చూస్తేనే భయం వేసేలా ఆయన అహంకార ధోరణికి విసిగిపోయి ఎవరికి చెప్పుకోవాలో వారి బాధలను అర్థం కాక లోలోపల కుమిలిపోతున్న నియోజకవర్గ ప్రజలకు నేనున్నానని భరోసానిస్తూ ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన వారి ఇంటికి పెద్ద బిడ్డగా ఉండి వారి పెద్ద జీతగాడిలా పనిచేస్తానని తూడి మేఘారెడ్డి. ఆయన మళ్లీ గెలిస్తే రాచరిక పాలన వస్తుందని ప్రజలు ఇప్పటికే భయపడి పోతున్నారని నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడతానని ప్రతి పల్లె తిరుగుతూ కొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ తెచ్చుకున్నారు.వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేను గెలిస్తే ప్రజలకు తనేమి చేస్తానో తన ఎజెండా ఏమిటో ప్రజలకు వివరించారు.



గత కెసిఆర్ ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న నిరంజన్ రెడ్డి వనపర్తి జిల్లా కేంద్రంలో పెబ్బేరులో అక్రమంగా సంత భూమిలను ఆక్రమించుకున్నారనే ఆరోపణలు వచ్చినా,ఫిర్యాదులు చేసినా చూస్తూ ఊరుకున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసమో చెప్పాలని వనపర్తి నియోజకవర్గం ప్రజలకు వివరించారు. అంతేకాక పెబ్బేరు సంతను మాజీ మంత్రి కబ్జా చేస్తే పట్టించుకునే నాధుడు కరువయ్యారని అట్టి కబ్జా చేసిన సంతను పెబ్బేరుకు తీసుకు వస్తానని మాట ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ప్రజాభవన్ గా నామకరణం చేసి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి వారం ప్రజాభవన్ లో ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో అభివృద్ధి మాటున అవినీతి, భూ కబ్జా పై విచారణ జరిపి దుర్వినియోగమైన ప్రజాధనాన్ని ప్రజలకు పంచుతామన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన బినామీ వ్యక్తుల పేర్లపై దాదాపు వందల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని,వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల్లో అవినీతిని విచారణ జరిపి బట్టబయలు చేస్తామని మాజీ మంత్రిని ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి వారిని ఎన్నో రకాలుగా వేధించిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి రిటర్న్ గిఫ్ట్ లకు సిద్ధంగా ఉండాలన్నారు.

## తాతపాపన్నపల్లిలో మహాత్ముడికి నివాళులు



**తూప్రాన్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాతపాపనిపల్లి ఆబోతుపల్లిలలో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పరిధి నాయకులు వారు మాట్లాడుతూ భారత దేశానికి ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం నేడు మనము అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా ఆయన త్యాగానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మామిడి వెంకటేష్, వార్డు నాయకులు ఎక్కలేదేవ్ వెంకటేష్ యాదవ్, వేణు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధి జయంతి వేడుకలు



**నాగారం, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతి పిత మహాత్మా గాంధి 155వ జయంతి పురస్కరించుకొని బుధవారం నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు బాపూజీ నగర్ కాలనీలోనీ విగ్రహానికి నాగారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ కోమీరెల్లి అనిత రెడ్డి,కౌన్సిలర్లు బీజ్జా శ్రీను,మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, పలువురు నాయకులు పూల మాలలు అర్పించి దేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన చేసిన సేవలను మననం చేసుకొని అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బాపూజీ కాలనీ కాలనీ అధ్యక్షులు యాకయ్య, విజయపురి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు, నాయకులు అబ్బోజు రాంసుధాకర్,పైళ్ల మల్లారెడ్డి,కొత్త గోపాల్ రెడ్డి,పంజలా నర్సింహా గౌడ్,చెండి శ్రీనివాస్,పంగ చంద్రయ్య, గంటా రమేష్, ప్రభాకర్ రెడ్డి,లక్ష్మణ్,ఉదయ,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోడూరులో ఘనంగా గాంధీ జయంతి



**సిద్దిపేట, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మహాత్ముడు గాంధీజీ చూపిన మార్గం అందరికీ అనుసరణీయమని సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంపరి కనకయ్య, అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం చిన్నకోడూర్ మండల కేంద్రంలో ఉన్న మాహాత్మా గాంధీ విగ్రహనికి బీఆర్ఎస్ మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మన్నే ఆనంద్, విద్యార్థి విభాగం మండల ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆరెస్ నాయకులు మాట్లాడుతూ శాంతి, అహింస అనే ఆయుధాలతో దేశానికి దాస్య శృంఖలాల నుంచి విముక్తి కల్పించిన గొప్ప చరిత్ర గాంధీదని అన్నారు. నాడు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ ఏకం చేసి శాంతియుతంగా భారతదేశానికి స్వతంత్రం తీసుకువచ్చిన మహానుబావుడని, ఆయన మార్గంలోనే నడుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ యువజన విభాగ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక అనిల్, యువ నాయకులు అరుణ్, సాయి, రాజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్బంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల ప్రగతి నగర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మల వేసి నివాళులర్పించారు. 126 డివిజన్ జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహాత్మగాంధీ రక్త దాన శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, కృష్ణ రెడ్డి, నాగారాజు, సతీష్ బాబు, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, ఖలీమ్, బలప్ప, రఫాత్, రాంచందర్ నాయక్, వీర బాబు, మల్లికార్జున్, రవి, కృష్ణ గౌడ్, రషీద్, పిల్లి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి మహిళా నాయకులు లక్ష్మి, చంద్రకళ, స్వాతి, కౌసల్య మరియు తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.


# జాతిపిత ఆశయాలను కొనసాగిద్దాం



### వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ గొప్ప అహింస వాది అని వారి ఆశయాలను, ఆలోచనలను ఆచరణలో మనమంతా కొనసాగిద్దామని వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి అన్నారు. మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పెద్దఅంబర్ పేట్ పురపాలక సంఘం కార్యాలయంలో పెద్ద అంబర్ పేట్ కూడలి, పసుమామల గ్రామంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి అధ్యక్షతన గాంధీజీ విగ్రహాలకు పూలమాలవేసి మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేసి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధి 4వ వార్డులో మొక్కల పంపిణీ, 24వ వార్డులో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి కౌన్సిలర్ లు వడ్డేపల్లి విద్యావతి, పసుల రాజేందర్ దండెం కృష్ణారెడ్డి పండుగల జయశ్రీ పబ్బతి లక్ష్మణ్ తొండపు రోహిణి రెడ్డి చెవుల హరిశంకర్ సిద్ధంకి కృష్ణారెడ్డి పాశం అర్చన కందాడ అనుపమ మండల కోటేశ్వరరావు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగన్న గూడెంలో జాతిపితకు నివాళులు




**గన్నవరం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రముఖులు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ సూక్తిని స్ఫూర్తిగా తీసుకుని మన గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రంగన్నగూడెం పంచాయతీ అభివృద్ధి నిమిత్తం 30లక్షల రూపాయలు నిధులు కేటాయించారని, దీనిని స్ఫూర్తి గా తీసుకుని మనమందరం అభివృద్ధి పదంలో గ్రామాన్ని నడిపించేందుకు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ కసుకుర్తి రంగామణి ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రముఖులు కసుకుర్తి అర్జునరావు, కసుకుర్తి నరసింహారావు, కసుకుర్తి నాగభూషణం, మైనేని కృష్ణారావు, పుసులూరు స్వామి, కాట్రు పాపారావు, కొలుసు గంగాజలం, కొలుసు శివయ్య, నెరుసు బుంగయ్య, కొమరపు సింహాచలం, ధర్మవరపు రమణ, ధర్మవరపు శ్రీనివాస్, చట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ బాధితులకు బిఆర్ఎస్ అండ

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతాపూర్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ పరిధిలోని కేసిఆర్ నగర్ లో మూసీ పరీవాహక ప్రాంతాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఇందులో భాగంగా మూసీ బాధితుల ఇండ్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయపరంగా పోరాటం చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆరే అని గుర్తు చేశారు. పేదల పక్షాన నిలబడేందుకు బీఆర్ఎస్ పార్టీ అవసరమైన ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఒక్క ఫోన్ చేస్తే చాలు, మేమంతా వచ్చేస్తాం. మీకు అండగా నిలబడతాం అని బాధితులకు హామీ ఇచ్చారు. మూసీ సుందరీకరణ హైడ్రా బాధితులకు బీఆర్ఎస్ భరోసా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి సర్వ బాబు యాదవ్, జహంగీర్, నరసింహ రెడ్డి కొప్పు నర్సింగ్ రావు చాంద్ పాషా, సూరం శంకర్ స్వామీ నరేష్, మనీష్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, సాగర్ మహేందర్, సంధ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




పి ఎం సి పరిధిలోని 25వ డివిజన్ వెస్ట్ క్రాంతి కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా త్మాగాంధీ జయంతి వేడుకలో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెస్ట్ క్రాంతి కాలనీ అశోషియేషన్ వారికి రూ.15 వేలతో ఆహుజా స్పీకర్లు అందించారు. ఈకార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


*-పీర్జాదిగూడ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్)*

## శివశంకర మహమ్మాయి దేవాలయంలో అన్నదానం



**ఉప్పల్, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ఉప్పల్ శ్రీ శివశంకర మహామ్మాయి దేవాల యంలో భాద్రపద మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,రాజు గొపాల్ చారి,శ్రీనివాస్,విజయ్,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి,పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేష్ చారి, శమిర్ పేట హనుమంతు రెడ్డి,మేకల దయాకర్ రెడ్డి,తీగ విఠల్ రావు, నర్సింగ్ రావు,సురేష్, నర్సింహ చారి,మహేష్ చారి, శ్రీనివాస్, ప్రకాశ్,అనిల్ రెడ్డి,రాం ప్రకాష్, రాజు,తురయి మహేందర్, సాయికుమార్ గౌడ్,సురేష్, రాకేశ్, శ్రీనివాస్,అశోక్ శంకర్,రాంప్రకాష్,ప్రవీణ్, దాస్, మహేష్, రమేష్ చారి, గుముడెల్లి క్రిష్ణ, సంతొష్, సాయి,నర్సింగ్ రావు,మల్లేశ్,సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్, వసంత్ చారి, అంజిరెడ్డి, కృష్ణ, చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ,మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్, పవన్ కుమార్, వెంకటేశ్,భవాని శంకర్, సాయిరాం, సంతోష్, తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాతపట్నం ఫారెస్ట్ అధికారిగా అమ్మన్నాయుడు



**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** ఇటీవలే జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పాతపట్నం రేంజ్ అధికారిగా టి. అమ్మన్నాయుడు బాధ్యతలు చేపట్టారు. గతంలో పలాస ఫారెస్ట్ అధికారిగా, నరసన్నపేట సోషల్ ఫారెస్ట్ రేంజర్ గా,విశాఖపట్నం జిల్లాలోని పాడేరు, విజయనగరం జిల్లాలో సాలూరుతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. పాతపట్నం రేంజర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా రేంజ్ పరిధిలో అటవీ శాఖ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని, ఏవైనా సమస్యలు ఉంటే పై అధికారుల దృష్టిలో పెట్టి ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీగా శ్రీను



**మోత్కూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన విద్యుత్ జూనియర్ లైన్ మన్ పురుగుల శ్రీను బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా సర్కిల్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. బుధవారం భువనగిరిలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో యాదాద్రి సర్కిల్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. లైన్ ఇన్ స్పెక్టర్ కూరాకుల అంజయ్య సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ బీసీ విద్యుత్ ఉద్యోగులకు మెరిట్ ఆధారంగా సీనియారిటీ ఇవ్వాలని కోరారు. తన ఎన్నిక కు కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో అనేక ప్రాంతాలలో దాండియా నృత్యాలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది. ఈ పరిస్థితులలో ఒక వర్గానికి చెందిన యువకులు దాండియా ముత్యాలలో చేరి హిందూ అమ్మాయిలను ప్రేమ పేరుతో లోబరచుకుంటున్నారని సనాతన దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు యామన్ సింగ్ ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తపరిచారు. హిందూ మహిళల సంరక్షణ కోసం దాండియా నృత్యాలలో పాల్గొనే పురుషులకు తప్పనిసరిగా బొట్టును అలంకరింప చేయాలని, దాండియా నృత్యంలో పాల్గొనే వారి నుండి ఆధార్ కార్డులను తీసుకోవాలని ఆయన సూచించారు.

– ధూల్‌పేట, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):

## మున్సిపాలిటీకి.. 45లక్షలు ఎగ్గొట్టిన రాచమల్లు అనుచరులు

### దసరా ఎగ్జిబిషన్లో గజిట్ ప్రకారమే రేట్లు పెట్టాలి

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** ప్రొద్దుటూరులో దసరా సందర్భంగా ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్‌లో దోచుకునే స్థితి ఇక నుండి స్వస్తి చెప్పాలని తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయ దశమి వేడుకలకు దేశంలోనే రెండో మైసూరుగా ప్రసిద్ధి గాంచిన ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో ఎంతో ప్రాముఖ్యమైనది ఎగ్జిబిషన్ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో గత ఐదు సంవత్స రాలుగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎగ్జిబిషన్లో చేసిన అరాచకం అతా ఇంతా కాదన్నారు. రాచమల్లు అనుచరులు ఎగ్జిబిషన్ వేలం పాట పాడి 45లక్షలు మున్సిపాలిటీకి ఎగర గొట్టారని ఆరోపించారు. ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం డబ్బులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వం మీద గాని విమర్శలు చేయడం సరికాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కూటమి ప్రభుత్వం మీద సహేతుకమైన విమర్శలు చేయడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా మున్సిపాలిటీ గెజిట్ లో పాడిన రేట్ల ప్రకారమే అమ్మాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో... ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు పట్ల హర్షం



**వలిగొండ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్త రామచందర్ యాదవ్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనల సవరణ ఆర్డినెన్స్ తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే పార్టీల నాయకులకు ఊరట కలిగించిందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర లోని వివిధ పార్టీల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఉన్న మాదిరిగానే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ప్రజా ప్రతినిధులుగా పోటీ చేయడానికి అవకాశం కల్పించడం వలన రాష్ట్రంలో జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ వార్డ్ మెంబర్లకు ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు అవకాశం కలుగుతుందని దానివల్ల వివిధ పార్టీల నాయకులు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలిగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ (ఎం) మండల కార్యదర్శి మేడి చంద్రయ్య మాదిగ, మేడి నర్సింగరావు, జనపాల స్వామి, మేడి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రెడ్డి సంఘాల సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్ 2(నిఘా న్యూస్):** జ్యోతిరావు పూలే భవన్‌లో తెలంగాణ రెడ్డి సంఘాల ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. తెలంగాణ ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నారెడ్డి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి నాయకత్వంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై ఆఫీస్ బేరర్స్ చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హరినాథ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు దేవి రెడ్డి విజితారెడ్డి, ట్రేడ్ యూనియన్ నాయకుడు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖైదీల వేతనాలను పెంచిన ప్రభుత్వం

- చంచల్ గూడ జైల్లో గాంధీ జయంతి వేడుకలు
- హజరైనా హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్, జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా



**చంచల్‌గూడ, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** గాంధీ మార్గాన్ని అందరూ అనుసరించాలని అది వ్యక్తికి, సమాజానికి చాలా మేలని హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్ అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సంధర్భంగా చంచల్ గూడ జైలులో జరిగిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా, న్యాయాధికారి పంచాక్షరి, చంచల్ గూడ జైలు సూపరిండెంటెంట్ శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హింస వైపు వెళ్లడం అనేది బలహీనతకు చిహ్నమని, అహింసా మార్గం అనేది మెరుగైనా సమాజానికి అవసరమని, ఆనాడే గాంధీ ఆచరించి దేశానికి స్వాతంత్రం సంపాదించటంలో కీలక పాత్ర పోషించారని హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్ పేర్కొన్నారు. జైళ్లశాఖ డీజీ డా.సౌమ్య మిశ్రా మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల జైళ్లకు తెలంగాణ జైళ్ల ఆదర్శమని, ఇక్కడి సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలు అన్ని రాష్ట్రాల వారు అనుసరిస్తున్నారని, ఇక్కడ సంస్కరణలు నిరంతరం కొనసాగిస్తున్నామని అన్నారు. ఇటీవలే ప్రభుత్వాన్ని ఒప్పించి సత్ప్రవర్తన కల ఖైదీలను విడుదల చేశామని, జైళ్లలో పనిచేసే ఖైదీల వేతనాలు పెంచాలనే సిఫారసులను నిన్ననే ప్రభుత్వం ఆమోదించినదని, తాము నిరంతరం ఖైదీల యందు మార్పుకోసం కృషి చేస్తుంటామని తెలిపారు. అంతకు ముందు జైల్ సూపరిండెంటెంట్ శివ కుమార్ గౌడ్ చంచల్ గూడ జైలు వార్షిక నివేదిక సమర్పించినారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ ఖైదీల సంక్షేమ దినోత్సవం





- నేరాలకు దారి తీసే పరిస్థితులను అసహ్యించుకోవాలి
- ఖైదీలు ప్రాయశ్చితంతో పరివర్తన చెందాలి
- జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

**కడప, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** క్షణికావేశంలో నేరం చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. బుధవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జైళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారంలలో జరిగిన ఖైదీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరు కాగా, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కారాగారాలలో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ నేరస్తులను అసహ్యించుకోకూడదని, ఆ నేరానికి దారితీసిన పరిస్థితులను మాత్రమే అసహ్యించుకోవాలన్నారు. అందుకే ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో వసతులను కల్పించిందన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా మన ప్రభుత్వం నెలకు రూ.4 వేలు చొప్పున పెన్షన్ ను ఇంటి వద్దనే అందిస్తుందన్నారు. క్షణికావేశంలో నేరం చేసి ఇక్కడకు ఖైదీలుగా వచ్చిన మీరు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలన్నారు. గతమంతా మర్చిపోయి ఇక్కడ నుండి విడుదలయ్యాక ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్దిని అందుకుని హుందాగా జీవిస్తూ సమాజంలో గౌరవ ప్రతిష్టలను పొందాలన్నారు. గొడవలు చిన్న అంశంపైనే జరుగుతాయి కానీ ఆ క్షణం ఓపికతో మౌనం పాటిస్తే గొడవలు జరగడానికి ఆస్కారమే ఉండదన్నారు. నేరం చేసే ముందు మనల్ని నమ్ముకున్న తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ముల భవిష్యత్తు గురించి ఒక క్షణం ఆలోచిస్తే అసలు నేరాలు జరగవన్నారు. తమ ఆవేశాలను, కోపాన్ని, ఆవేశాన్ని అదుపులో ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగా, మెడిటేషన్ చేయడంతో పాటు తమ ఇష్ట దైవాన్ని పూజించాలన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు మాహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లు జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## బాసరలో దసరా ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష

- అధికారులు తప్పులు చేస్తే క్షమించేది లేదు
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**బాసర,అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం సరస్వతి అమ్మవారి క్షేత్రంలో రాజన్న అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం అయితే ఊరుకునేది లేదని ఆలయ అధికారులను హెచ్చరించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, ఇతరత్ర సౌకర్యాలు కల్పించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి, భక్తులు రానున్న సందర్భంగా సరస్వతి అమ్మవారి దర్శనం కోసం వేచి చూసే భక్తులకు ఇలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదు అన్నారు. క్యూలైన్లలో పాల పంపిణీ, అల్పాహారం పంపిణీ చేయాలని సూచించారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అందుకు అవసరమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు తెలియజేశారు. భక్తుల వాహనాలకు ఇబ్బందులు కలగకుండా విశాలమైన ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు విశ్రాంతి కోసం సత్రాల ఏర్పాటు చేయాలన్నారు. తప్పులు జరిగితే సహించేది లేదని తేల్చి చెప్పారు. సమావేశంలో ఆలయ ఇవో తోపాటు ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## టిటిడి బ్రహ్మోత్సవాలకు బోరుభద్ర కోలాట బృందం

**శ్రీకాకుళం, అక్టోబరు2 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంత బొమ్మలి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన సాయి గాయత్రీ కోలాటం బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందింది. తిరుపతి దేవస్థానంలో జరగబోవు కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా అక్టోబరు 7న ప్రదర్శన ఇవ్వబోతున్నారు. కోలాటం బృంద సభ్యులు హారిక, సంతోషి, దివ్య, నదియా, అనూష మిగిలిన సబ్యులకు బోరుభద్ర గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజలు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## కూల్చివేత భయంతో గుండెపోటు..!

### అంబర్ పేట తులసీరామ్ నగర్ నివాసి మృతి



**అంబర్‌పేట, అక్టోబర్ 2(నిఘా న్యూస్):** అంబర్ పేట మండల పరిధిలో గల మూసీ పరివాహక ప్రాంతం న్యూ తులసి రామ్ నగర్ లంకకు చెందిన గానద శ్రీ కుమార్(51) బుధవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. రెవెన్యూ అధికారులు రావడం, లంక బస్తీలో సర్వేలు చేయడం తో ఎలాగైనా ఇండ్లను కూల్చివేస్తారనే ప్రచారం జోరుగా సాగడంతో మనస్థాపానికి గురై గత ఐదారు రోజుల నుంచి ఆయన తిండి తిప్పలు మానివేశాడు. ఎవరు చెప్పిన వినకుండా బెంగతోనే కాలం గడిపాడు. ఇల్లు కూలిపోతే ఎలా అనే ఆందోళనతో ఉన్నాడు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో చాతిలో నొప్పి ఉందని కుటుంబ సభ్యులతో చెప్పడంతో వారు అంబులెన్స్ లో హాస్పిటల్ కి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో గుండెపోటు వచ్చి చనిపోయాడు. ఇతనికి ముగ్గురు కుమారులు. ఈ సంఘటనతో లంక బస్తి లో విషాద ఛాయలు నెలకొన్నాయి. మూసి కూల్చివేతలు ఏమో కానీ ఒక నిండు ప్రాణాన్ని ప్రభుత్వం బలిగొందని బస్తీ వాసుల ఆరోపిస్తున్నారు.

## సమయపాలన పాటించని పంచాయితీ కార్యదర్శులు




**కారేపల్లి, అక్టోబర్ 2 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని 41గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇటీవల బదిలీపై వెళ్లగా నూతన వచ్చిన కార్యదర్శులు ఒంటిగంట ఇంటి బాట పడుతున్నారని విమర్శలు వెలుగుతున్నాయి. ప్రభుత్వం మారి ప్రత్యేక పాలన వచ్చిన వచ్చిన కార్యదర్శుల తీరు మాత్రం మారడం లేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో పారిశుద్ధ పనులు జరగడం లేదని గ్రామంలో ఎక్కడి చేత కుప్పలు అక్కడే ఉంటున్నాయని ట్రాక్టర్ తిరగక సుమారు మూడు నెలలు అవుతుందని గ్రామస్తులు తన ఆవేదన వ్యక్తపరిచారు. ఇటీవల వర్షాలు కురిసిన గ్రామాలలో కనీసానికి బ్లీచింగ్ కూడా చల్లలేదని ఎంత చెప్పినా నూతన కార్యదర్శులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య లోపం కారణంగానే విష జ్వరాలు వచ్చి ప్రజలంతా మంచాన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని స్పష్టంగా తెలుస్తుంది దీనికి నిదర్శనం మండలానికి జైత్రం తండా, కారేపల్లికి దగ్గరలో ఉన్న వెంకటయ్య తండా గ్రామాలలో విధి నిర్వహణలో ఉన్న కార్యదర్శులు ఉదయాన్నే వచ్చి ఒంటి పూటకి ఇంటి బాట పడుతున్నారని ప్రజలకు అందుబాటులో ఉండడం గ్రామస్తులు తెలిపారు.

### పాతపట్నంలో.. ఐటిడిఏతో పాటు

# వంద పడకల ఆసుపత్రి

- 2.3 కోట్ల వ్యయంతో హాస్టల్ భవన నిర్మాణ పనులు ప్రారంభం
- హాజరైన కేంద్ర,రాష్ట్ర మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే
- ధనుపురం నుంచి పాతపట్నం వరకు భారీ ర్యాలీ



**శ్రీకాకుళం, అక్టోబరు 2 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్మన్‌లో భాగంగా 4హాస్టల్ బిల్డింగ్‌లు మంజూరు అయితే అందులో పాతపట్నం నియోజక వర్గానికే రెండు కేటాయించడం జరిగింది.2.3 కోట్లు రూపాయలు అంచనా వ్యయంతో పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకల్ పుండ్కర్ తదితరులు ఆధ్వర్యంలో శంకు స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర మంత్రుల హోదాలో నియోజకవర్గంలో మొదటి సారి వస్తున్న సందర్భంగా శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికేందుకు ధనుపురం నుంచి పాతపట్నం వరకు వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ గా రావడం జరిగింది. అనంతరం ఆల్ ఆంధ్ర రోడ్ వద్ద గల పాఠశాల ఆవరణలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం కావడంతో అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని తెలిపారు. అలాగే ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం పాతపట్నం నియోజకవర్గంలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని,అలాగే పాతపట్నం సిహెచ్‌సీ 100 పడకల ఆసుపత్రిగా పెంచుతామని తెలిపారు. అదేవిధంగా గతంలో మంజూరు చేసిన 3ఎత్తిపోతల పథకాలను మరలా మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ పాతపట్నంను అభివృద్ధి చేసే భాధ్యత స్థానిక శాసనసభ్యులతో పాటు నాపై కూడా ఉందన్నారు.చివరగా పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గం ఉపాధి లేక వలసలు, పేదరికం వలన అభివృద్ధిలో వెనుకబాటులో ఉన్నామన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com